

కంచిపట్టు
పసిడితో పోటీ
*8 నెలల్లో 50% పెరిగిన చీరల ధర* › 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 23.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 329 ‖ వెల (Price) రూ.6.50 | బుద్ధ పౌర్ణమి

గురువారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-44. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం తిథి: పౌర్ణమి రాత్రి 7-23 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-15 వరకు. వర్జ్యం: పగలు 1-24 నుంచి పగలు 3-04 వరకు. రాహుకాలం: పగలు 1-50 నుంచి పగలు 3-27 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-02 నుంచి ఉదయం 10-54 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-14 నుంచి సాయంత్రం 4-06 వరకు. అమృతకాలం: రాత్రి 11-22 నుంచి రాత్రి 1-01 వరకు. కూర్మ జయంతి, అన్నమాచార్య జయంతి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# దవాఖానలకూ కరెంటు కోతలు




ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కైన వరంగల్ ఎంజీఎం దవాఖానలో రోగుల కష్టాలకు ప్రత్యక్ష నిదర్శనం ఈ ఫొటో. మంగళవారం సాయంత్రం దాదాపు 5 గంటలపాటు విద్యుత్తు నిలిచిపోవడంతో అత్యవసర విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగుల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. కరెంటు వచ్చే వరకు వైద్య సేవలు స్తంభించిపోయాయి.




భువనగిరి జిల్లా దవాఖాన బుధవారం అంధకారంలో మగ్గిపోయింది. రాత్రి 8 గంటలకు పోయిన కరెంటు గంట తర్వాత రావడంతో రోగులు, చిన్నారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. అవసరానికి ఆదుకోవాల్సిన జనరేటర్ కూడా మొండికేయడంతో సెల్‌ఫోన్ల వెలుగులోనే వైద్యులు సేవలు అందించాల్సి వచ్చింది. కరెంటు వచ్చే వరకు అత్యవసర సేవలు నిలిచిపోయాయి.

› 8

# తెలంగాణలో కాంగ్రెస్ చీకటి





వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సమావేశానికి హాజరైన పట్టభద్రులు

## 'ఎంజీఎం'లో గంటల కొద్దీ కరెంటు పోయినా పట్టించుకునే దిక్కులేదు

- క్రిటికల్ పేషెంట్ల పరిస్థితేమిటి?.. ఐటీ కంపెనీలు పోతున్నా పట్టించుకోరా?
- 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి రాగానే మోసం
- కాంగ్రెస్ చెప్పిన మార్పు అంటే ఇదేనా?.. వడ్లకు బోనస్ బోగస్‌గా మారింది
- నాట్లప్పడే కేసీఆర్ రైతుబంధు పడేది.. ఎన్నికలు ఉన్నప్పడే రేవంత్ ఇస్తున్నడు
- ఎంపీ ఫలితాల తర్వాత జాబ్ ఏమైతదోనని సీఎం ఆందోళన పడుతున్నడు
- బిట్స్ పిలానీయా? పల్లీ బఠానీయా?.. పట్టభద్రులు తేల్చుకోవాలి?
- రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని నర్సంపేట, వరంగల్ సమావేశాల్లో కేటీఆర్ పిలుపు

వరంగల్, మే 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా నిండకముందే తెలంగాణలో చీకట్లు తెచ్చిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం దవాఖానలో ఐదు గంటలపాటు కరెంట్ పోవడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శమని దుయ్యబట్టారు. 'ఎంజీఎంలో ఐదు గంటలపాటు కరెంట్ లేదు. జనరేటర్లు లేవు. చిన్నపిల్లలు, నవజాత శిశువులు, క్రిటికల్‌కేర్‌లో వెంటిలేటర్లపై ఉండే పేషెంట్ల పరిస్థితి ఎలా ఉంటుంది? ఇదేనా మార్పు?' అని కేటీఆర్ ప్రశ్నించారు. వరంగల్-నల్లగొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో › 3వ పేజీలో



ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని
## గెలిపించండి

- ఆయన విద్యావంతుడు.. సమాజసేవకుడు
- జేడీ లక్ష్మీనారాయణ పిలుపు
- ఎక్స్‌లో పట్టభద్రులకు విజ్ఞప్తి

› 3

వెయ్యికోట్ల స్కామ్‌లో
## ఉత్తమ్ పాత్ర

- నావద్ద పూర్తి ఆధారాలున్నయ్
- దీనిపై బహిరంగ చర్చకు సిద్ధం
- బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

› 8

బంగాళాఖాతంలో
## అల్పపీడనం

- 24 గంటల్లో వాయుగుండం
- తుఫానుగా మారే అవకాశం
- మూడు రోజులు వర్షాలు

› 10

## మలేరియాకు కొత్త వ్యాక్సిన్!

› 9

- జేఎన్‌యూ శాస్త్రవేత్తల అభివృద్ధి

## మళ్లీ టోల్ బాదుడు

- జాతీయ రహదారులపై 5 శాతం చార్జీల పెంపు
- జూన్ 1 నుంచి అమలు

› 2

- విత్తనాలు కోసం బారులు



నిన్నటి వరకు కరెంటు, సాగునీరు కోసం తండ్లాడిన రైతు ఇప్పుడు విత్తనాల కోసం పడరాని పాట్లు పడుతున్నాడు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో జనుము విత్తనాల కోసం వ్యవసాయ కార్యాలయం వద్ద పొద్దెక్కకముందే బారులు తీరిన రైతులు.. కాంగ్రెస్ సర్కారులో కష్టాలకు నిదర్శనంగా నిలుస్తున్నారు.

1,440 కిలోల నిషేధిత పత్తి విత్తనాలు సీజ్ › 10

## సన్నాలంటే ఏవి.. ఏ రకం వడ్లకు బోనస్?

- సన్న రకాలపై స్పష్టత కరువు.. జాబితా విడుదల చేయని ప్రభుత్వం.. ప్రభుత్వ, ప్రైవేటు రకాలతో జిల్లాకో వెరైటీ
- మార్కెట్లో వంద రకాల సన్నాలు.. ఏ రకం సాగుచేయాలో తెలియక అయోమయంలో అన్నదాతలు
- జాబితాలో లేకుంటే బోనస్ సున్నా.. అన్ని రకాలకు ఇస్తే జాబితాతో పనేంటి?

› 10






## భార్య ముందే భర్తపై మహిళాఎస్సై దౌర్జన్యం

- మధురానగర్ వైన్స్ ఘటనలో మలుపు
- బాధితులపై కులంపేరుతో తిట్లు
- ఘటనాస్థలానికి పిలిపించి మరోసారి పోలీసుల దౌర్జన్యం
- భార్యముందే మర్మాంగాలపై తన్నులు
- ఎస్సీ కమిషన్‌కు బాధితుల ఫిర్యాదు

› 2

## ఒక్కో బిడ్డపై రూ.75 లక్షలు!

- కాన్పు నుంచి డిగ్రీ వరకు ఒక్కో సంతానంపై భారతీయుల ఖర్చు ఇదీ!
- ఎడ్యూ ఫండ్ తాజా నివేదిక
- పిల్లల్ని కనేందుకు కొత్త జంటల వెనుకంజ

› 7

## బీసీ సంఘాల మెరుపు ధర్నా

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లకు డిమాండ్
- రాజకీయ అవకాశాలను దెబ్బతీస్తే గుణపాఠం తప్పదు
- కాంగ్రెస్‌కు బీసీ నాయకుడు రాజారాంయాదవ్ హెచ్చరిక

› 3

## అదానీ.. నయా బొగ్గు కహానీ

- నాణ్యతలేని బొగ్గు కారుచౌకగా కొనుగోలు
- ప్రభుత్వ సంస్థకు హైగ్రేడ్ క్వాలిటీగా నమ్మించి బురిడీ
- అదానీ గ్రూప్ మరో బొగ్గు కుంభకోణం వెలుగులోకి..

› 14


